క్లుప్తంగా

ఏపీటీఎఫ్ వాల్ క్యాలెండర్ ఆవిష్కరణ



డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ

కందుకూరు రూరల్: ఏపీటీఎఫ్ నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను ఎంఈఓ ఎస్ వెంకటేశ్వరనాయక్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఏపీటీఎఫ్ ప్రతి సంవత్సరం ఆ సంవత్సరంలో వచ్చిన జీఓ ను పుస్తక రూపంలో అందించడం బాగుందన్నారు. ఏపీటీఎఫ్ కందుకూరు జోన కన్వీనర్ ఎస్‌డీ.మునీర్‌బాషా, కో కన్వీనర్ ఏ.వెంకటేశ్వర్లు, పూర్వ జిల్లా ఉపాధ్యక్షుడు తలారి సుబ్బారావు, కందుకూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసరావు, ఎస్‌కే.బడేసాహెబ్, మండల బాధ్యులు వి.కమలాకర్, ఎస్‌కే.మధు, టి.బాలకృష్ణ, బి.మధుసూదన రావు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ విజేత ఇమ్మడిచెరువు



విజేతకు బహుమతి అందజేస్తున్న ఎంపీటీసీ జనార్దన్‌రెడ్డి

వెలిగండ్ల: క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని హుస్సేన్‌పురం ఎంపీటీసీ సభ్యుడు దేవిరెడ్డి వెంకట జనార్దన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఇమ్మడిచెరువులో ఐఎండీ పవర్ కింగ్ మెగా క్రికెట్ టోర్నమెంట్స్ ఆదివారంతో ముగిశాయి. ఈ టోర్నమెంట్స్‌లో విన్నర్‌గా ఇమ్మడిచెరువు టీం నిలవగా రన్నర్‌గా, వెదుళ్లచెరువు టీం నిలిచింది. విన్నర్ టీం ఇమ్మడిచెరువుకు హుస్సేన్‌పురం ఎంపీటీసీ సభ్యుడు డి.జనార్దన్‌రెడ్డి రూ.15,116 నగదు బహుమతి అందజేశారు.

నేడు నరసింహస్వామి ఆలయంలో ముక్కోటి వేడుకలు

సింగరాయకొండ: ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా పాతసింగరాయకొండలోని వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం ఉదయం 6 గంటల నుంచి వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తున్నట్లు ఈఓ పి.కృష్ణవేణి పేర్కొన్నారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆదివారం ఓ ప్రకటనలో కోరారు.

ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

పొన్నలూరు: మండలంలో ఖాళీగా ఉన్న రెండు అంగన్‌వాడీ ఆయా పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.రమాదేవి ఆదివారం తెలిపారు. లింగంగుంట(జనరల్), చెరుకూరు(ఎస్సీ)లో ఖాళీల భర్తీకి ఈ నెల 9వ తేదీలోగా కొండపి ఐసీడీఎస్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నేడు అన్నదాన సత్రాల కమిటీ సమావేశాలు

కొనకనమిట్ల: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వెలుగొండలో సోమవారం ముక్కోటి ఏకాదశి ఉత్సవాల సందర్భంగా పలు సామాజిక కులాల అన్నదాన సత్రాల కమిటీ సమావేశాలు నిర్వహిస్తారని ఆయా సత్రాల కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఆర్యవైశ్య, యోగి వేమన రెడ్లు, కాకతీయ కమ్మ, శ్రీకృష్ణ యాదవ అన్నదాన సత్రాల్లో కమిటీ సమావేశాలు జరుగుతాయని ఆయా అన్నదాన సత్రాల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు జగన్, కొప్పుల కొండారెడ్డి, ముప్పా వెంకటసుబ్బారెడ్డి, పొదిలి మాలకొండయ్యచౌదరి, పమిడి వెంకటేశ్వర్లుచౌదరి, సాదం వీరయ్య యాదవ్, ఎన్.వెంకటేశ్వర్లు యాదవ్, పిన్నిక నాగేశ్వరరావు, ఈర్ల బాలవెంకటేశ్వర్లు తెలిపారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తారన్నారు.

ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

పుల్లలచెరువు: మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న ఆయా పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సీడీపీఓ పద్మావతి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మర్రివేముల-2(బీసీ-ఎ), సిద్ధనపాలెం(ఈడబ్ల్యూస్), రెంటపల్లి-1(బీసీ-డి), సీ కొత్తపల్లి(బీసీ-బి), నాయుడుపాలెం-3(ఓసీ), ముటుకుల-1(ఓసీ)లో ఖాళీలకు ఈ నెల 9వ తేదీలోగా యర్రగొండపాలెంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

కోటా సత్యమాంబదేవికి ప్రత్యేక పూజలు

బేస్తవారిపేట: మండలంలోని గొట్లమిండ్ల కోటా సత్యమాంబదేవి, బేస్తవారిపేట, పాపాయిపల్లె గ్రామాల్లోని పోలేరమ్మ ఆలయాల్లో, త్రిలోక పుణ్యక్షేత్రంలోని సాయిబాబా, వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో నూతన సంవత్సరం, ఆదివారం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కోటా సత్యమాంబదేవి ఆలయంలో అమ్మవారికి అర్చనలు, సహస్రనామ పూజలు, కుంకుమ పూజలు, అఖండహారతి నిర్వహించారు.

నూతన సంవత్సర కోలాహలం



వైఎస్సార్ భవన్‌లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



సీఐ రంగనాథ్ నివాసంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న పోలీసులు

కనిగిరి రూరల్: నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యేని కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వర్తక, వ్యాపార సంఘాల నాయకులు భారీగా తరలివచ్చారు. గంగసాని హుస్సేన్ రెడ్డి, ఎంపీపీ గంగసాని లక్ష్మీ, జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, సింగిల్ విండో అధ్యక్షులు పువ్వాడి సుజాత, దరిశి రాము, బారా షరీఫ్‌ల ఆధ్వర్యంలో పామూరు మండల నాయకులు భారీ గజమాలతో, వేల్పుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో యూత్ నాయకులు గజమాలతో సత్కరించారు. వాసవీసత్ర సముదాయరాష్ట్ర అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు దేవుని జ్ఞాపికను అందచేసి సన్మానించారు. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత పార్టీ యూత్ ఆధ్వర్యంలో , ఆదివారం వైఎస్సార్ భవన్‌లో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్దన్, ఆర్ మాణిక్యరావు, కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ న్యూ ఇయర్ కేక్‌ను ఎమ్మెల్యే కట్ చేశారు.

10 వేల మంది భోజనం..

నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన వారికి 10 వేల మందికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజన వసతి కల్పించారు. ఎమ్మెల్యే బుర్రాకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో తహసీల్దార్ యు పుల్లారావు, ఆరు మండలాలు తహసీల్దార్‌లు, సీఐలు బి. పాపారావు, కె. శ్రీనివాసరావు, ఆరు మండలాల ఎస్సైలు, ఎన్జీఓ సంఘ అధ్యక్షుడు పీవీ రమణారెడ్డి, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఏపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా, వైస్ ఎంపీపీలు, పార్టీ కన్వీనర్లు పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్‌ను ఇంటి వద్ద పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఏఎంసీ చైర్మన్ వైఎం సరితారెడ్డిని, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు వైఎం ప్రసాద్‌రెడ్డిని పలువురు నాయకులు, వర్తకుల, వ్యాపారులు ఇంటి వద్ద కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.

వెలిగండ్ల: టీటీడీ పాలక మండలి సభ్యులు, ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్‌కి మండల స్థాయి అధికారులు, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఆదివారం తెలిపారు. ఎంపీపీ రామన మహాలక్ష్మీ, ఎంపీడీఓ టి.సుకుమార్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రామన తిరుపతిరెడ్డి, వైస్‌ఎంపీపీలు వై నాగూర్‌యాదవ్, టి. మేరిపుష్ప, ఆరె కటిక రాష్ట్ర చైర్మెన్ దాదా లక్ష్మీకుమారి, సింగిల్‌విండో మాజీ చైర్మెన్ పొల్లా సుబ్రహ్మణ్యం, సర్పంచ్ టి. సురేష్ బాబు, సింగిల్‌విండో డైరెక్టర్ టి.నాని, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, ముదిరాజ్ రాష్ట్ర కార్యదర్శి కుప్పనబోయిన పద్మావతి, వైఎస్సార్ సీపీ నాయకులు వై నాగూర్‌యాదవ్, టి. దేవసహాయం , ఎలికె నారాయణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల శాఖ అధికారులు ఎమ్మెల్యేని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ గాయం సావిత్రిని కల్సి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం వైఎస్సార్ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, ఎంపీపీ గాయం సావిత్రి, యూత్ అధ్యక్షుడు భవనం కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గురుప్రసాదు, మహిళా మండల అధ్యక్షురాలు కస్తాల బేబీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు శుభాకాంక్షలు తెలిపారు.

పీసీపల్లి: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కనిగిరి వైఎస్సార్ భవన్‌లో ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్‌ని మండల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ అత్యాల జపన్య, జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకేరెడ్డి, మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి, జయరామిరెడ్డి, భాస్కర్, మైల రవణమ్మ, ఆరుముళ్ల రవి, సర్పంచ్ మూలె రాజశేఖర్‌రెడ్డి, పరిమి వెంకట్రావ్, జేమ్స్, మహేష్ నాగ్, మేకల మాల్యాద్రి, సుదర్శన్, కృష్ణ, భూమిరెడ్డి కొండారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు.

పామూరు: నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ గంగసానిలక్ష్మి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, వారి వారి నివాసాల్లో జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, సింగిల్‌విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, సర్పంచ్ అల్లూరి రాగమ్మ, యాదాల వెంకట సాయికిరణ్‌లు పార్టీ కార్యకర్తల నడుమ కేక్ కోసి పంచిపెట్టారు. నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కనిగిరి వైఎస్సార్ భవన్‌లో ఎమ్మెల్యేని కలిసి సన్మానించారు. కందుకూరురోడ్‌లో కార్మికులు ఏర్పాటుచేసిన కేక్‌ను సీఐ శ్రీనివాసరావు, ఎస్సై సురేష్ యాదవ్‌లు కేక్ కట్ చేశారు.

నూతన సంవవత్సర కోలాహలం

టంగుటూరు: నూతన సంవత్సర వేడుకలను కొండపి నియోజకవర్గంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు, ఆయన సతీమణి లక్ష్మి, కుటుంబ సభ్యులకు పార్టీ కార్యాలయంలో ఆరు మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, పలు శాఖల అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అశోక్‌బాబు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 10 వేల మందికి పైగా పాల్గొన్నారు. పార్టీ మండల అధ్యక్షులు సూదనగుంట హరిబాబు, కొండపి ఏఎంసీ వైస్ చైర్మన్ చింతపల్లి హరిబాబు, రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, సొసైటీ అధ్యక్షుడు రావూరి ప్రవీణ్ కుమార్, బీసీడి ఉదయకుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక వెంకటాయపాలెం రోడ్డులో న్యూ లైఫ్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

సింగరాయకొండ: స్థానిక డాక్టర్ శివరామిరెడ్డి హాస్పిటల్లో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఆర్టీసీ నెల్లూరు జోనల్ చైర్‌పర్సన్ బత్తుల సుప్రజరెడ్డి, వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్ కుమార్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. మూలగుంటపాడులోని సీఐ దాచేపల్లి రంగనాథ్ నివాసంలో పోలీసులు సీఐ దంపతులతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ఫిరోజ్‌ఫాతిమా కేక్ కట్ చేశారు. కందుకూరు రోడ్డులోని తెలుగు బాప్టిస్టు చర్చిలో, స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని గాంధీ విగ్రహం వద్ద వాసవీ వనితా క్లబ్ మండల అధ్యక్షురాలు, ఎంపీటీసీ-1 సోమిశెట్టి వాసవి, వాసవీ క్లబ్ అధ్యక్షుడు సోమిశెట్టి సురేష్‌బాబు ఆధ్వర్యంలో, అలాగే షిర్డీ సాయి మందిరంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.

పొన్నలూరు: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై డి.రాజారావు, జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

మర్రిపూడి: మర్రిపూడిలో వైఎస్సార్ సీపీ నేత ఇనుకొల్లు శ్రీనివాసరెడ్డి కేక్ కట్ చేశారు. మహాలక్ష్మీ ఫిల్లింగ్ స్టేషన్‌లో పలువురికి అన్నదానం చేశారు. మండల వైఎస్సార్ సీపీ నాయకులు ఒంగోలులో టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, వరికూటి అశోక్‌బాబు, మాదాసి వెంకయ్యను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు బోద రమణారెడ్డి, నాయకులు మాచేపల్లి నాగయ్య, బోగసముద్రం విజయభాస్కర్‌రెడ్డి, ఇనుకొల్లు సుబ్బారెడ్డి, బీవీ భాస్కర్‌రెడ్డి, మొల్లల శివరామిరెడ్డి, వనిపెంట మల్లికార్జునరెడ్డి, యు.చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం: మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. చర్చిలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నాయకులు, ప్రజాప్రతినిధులను కలిసి శుభాకాంక్షలు చెప్పారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులను కలిసి వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అందరూ కలిసి కనిగిరి వెళ్లి ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపారు.

గుడ్లూరు: నూతన సంవత్సర వేడుకలను మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పులి రమేష్, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ప్రసాదరెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి మారుతీరావు కేక్ కట్ చేసి సిబ్బందికి పంచి పెట్టారు. కొత్త సంవత్సరంలో ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు, సిరిసంపదలతో జీవించాలని కోరుతూ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

కందుకూరు అర్బన్: పట్టణ ప్రజలు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. దేవాలయాల్లో, చర్చిల్లో, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించుకుని బంధువులు, మిత్రులను కలసి శుభాకాంక్షలు తెలుపుకుని స్వీట్లు పంచుకున్నారు. ఆర్టీసీ డిపోలో ఉద్యోగులు నూతన సంవత్సరం వేడుకలు జరుపుకున్నారు. అనంతరం డిపో మేనేజర్ పెద్దన్నశెట్టి కలసి బొకేలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



బాలినేని శ్రీనివాసరెడ్డిని పూలమాలతో సన్మానిస్తున్న నాయకులు



జంకె వెంకటరెడ్డితో మర్రిపూడి మండల నాయకులు



ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలుపుతున్న వెలిగండ్ల ఎంపీడీఓ, నాయకులు



ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలుపుతున్న హెచ్ఎంపాడు ఎంపీపీ, అధికారులు



పామూరులో కేక్ కట్ చేస్తున్న సీఐ, ఎస్సై



పొన్నలూరులో కేక్ కట్ చేస్తున్న ఎస్సై, వైఎస్సార్ సీపీ నాయకులు



కందుకూరు డిపో మేనేజర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఆర్టీసీ సిబ్బంది



గుడ్లూరులో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ రమేష్



సీఎస్‌పురం ఎంపీపీ వెంకటేశ్వర్లుకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



ఎమ్మెల్యే బుర్రాను సన్మానిస్తున్న పీసీపల్లి మండల నాయకులు

అర్హులందరికీ పింఛన్లు



పింఛన్ల పంపిణీలో చైర్మన్ గఫార్, కౌన్సిలర్ దీప

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం హయాంలో అర్హులందరికీ పార్టీలకతీతంగా వైఎస్సార్ పింఛన్ కానుక అందజేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 12వ సచివాలయంలో పెంచిన్ల పింఛన్లను చైర్మన్ గఫార్, కౌన్సిలర్ పసుపులేటి దీపాలు పంపిణీ చేశారు. చైర్మన్ గఫార్ మాట్లాడుతూ గతంలో పింఛన్ కోసం రోజుల తరబడి వేచి ఉండే దుస్థితి ఉండేదని, నేడు ఆ పరిస్థితి లేదన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని వివరించారు. 18వ వార్డులో వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్ పింఛన్ నగదును పంపిణీ చేశారు.

సీఎస్‌పురం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇంటికి పెద్ద కొడుకులా ప్రతీ కుటుంబానికి అండగా నిలుస్తున్నారని వైస్ ఎంపీపీలు దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి అన్నారు. ప్రభుత్వం పెంచిన పింఛన్ నగదును ఉప్పలపాడులో దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, అయ్యలూరివారిపల్లిలో భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి, అంబవరంలో మాజీ సర్పంచ్ అద్దంకి రమణయ్య అందజేశారు.

గుడ్లూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్‌ను రూ.2,750కి పెంచి ఇవ్వడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వలంటీర్లు తెల్లవారు జాము నుంచే ఇళ్లకు వెళ్లి పింఛన్ అందజేశారు.

కందుకూరు అర్బన్: పెరిగిన పింఛన్ నగదును పట్టణంలో ఆదివారం వేకువజాము నుంచే వలంటీర్లు ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మనోహర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఆదివారం ఒక్కరోజు 80 శాతం పింఛన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు.

పింఛను పెంపుపై అవ్వాతాతల హర్షం

మర్రిపూడి: వైఎస్సార్ పింఛను కానుక పెంపుతో అవ్వాతాతల మోముల్లో ఆనందం వెల్లివిరిసింది. మండలంలోని 4,624 మంది పింఛను లబ్ధిదారులు ఉండగా, ఈ నెలలో నూతనంగా మరో 135 మందికి పింఛను మంజూరు చేశారు. వీరందరికీ పింఛను కానుకగా రూ.1,28,81000ను ఆదివారం తెల్లవారుజామున వలంటీర్లు అందజేశారు.



కాకర్లలో వృద్ధురాలికి రూ.2,750 అందజేస్తున్న గ్రామ నాయకుడు శివరామిరెడ్డి, సచివాలయ సిబ్బంది



సీఎస్‌పురంలో పింఛన్ అందజేస్తున్న వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి



గుడ్లూరులో పింఛన్ అందజేస్తున్న వృద్ధురాలు



కందుకూరులో పింఛన్ అందజేస్తున్న వలంటీర్

వల్లూరమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు



వల్లూరమ్మ తల్లిని దర్శించుకుంటున్న భక్తులు

టంగుటూరు: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వల్లూరమ్మ ఆలయంలో నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆలయ అర్చకులు అభిషేకాలు, కుంకుమ పూజ, గోత్ర నామార్చనలు, వాహన పూజలు నిర్వహించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా వల్లూరమ్మ ట్రస్టు బోర్డు చైర్మన్ కాలె శ్రీనివాసులు, ఆలయ ఈఓ రమేష్ ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు నాగేశ్వరరావు, ఉప ప్రధాన అర్చకులు ఉమాశంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

నారాయణస్వామి ఆలయ క్యాలెండర్ ఆవిష్కరణ



నారాయణస్వామి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బుర్రా

సీఎస్‌పురం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి ఆలయ క్యాలెండర్‌ను టీటీడీ పాలక మండలి సభ్యుడు, ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదివారం ఆవిష్కరించారు. నారాయణస్వామి ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి ఆలయ సిబ్బందితో కలిసి కనిగిరి లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బుర్రాను కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నారాయణస్వామి ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, కోవిలంపాడు సర్పంచ్‌లు షేక్ ఖాదర్‌బీ బుజ్జి, ఆంతోని, పాలుగుళ్ల రమణారెడ్డి, బొర్రాజు టైగర్, పులి చంద్రశేఖర్ ఉన్నారు.

నారాయణస్వామి ఆలయం వద్ద భక్తుల సందడి



నారాయణస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న జెడ్పీటీసీ, శ్రీనివాసులు

సీఎస్‌పురం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి ఆలయం వద్ద భక్తుల సందడి నెలకొంది. భక్తులు అధిక సంఖ్యలో నారాయణస్వామిని దర్శించి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు సత్యనారాయణశర్మ స్వామికి విశేష పూజలు, అభిషేకాలు, అర్చన, గో పూజ, మహా నివేదన తదితర పూజలు చేపట్టారు. జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, కదిరి బాబూరావు విద్యా సంస్థల సెక్రటరీ కదిరి పార్థసారథి, షీప్ సొసైటీ జిల్లా మాజీ అధ్యక్షుడు చల్లా రాఘవులు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు చెరుకుపల్లి రాధాకృష్ణారెడ్డి తదితర ప్రముఖులు నారాయణ స్వామిని దర్శించుకొని పూజలు చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి నర్రా నారాయణరెడ్డి, ట్రస్టుబోర్డు చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి భక్తులకు వసతి సౌకర్యాలు సమకూర్చారు.